www.aksharadarbar.com

గురువారం 29, ఆగస్టు 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ సంచిక : 176 సంపుటి :02 పేజీలు : 04 వెల : 05

గవర్నర్‌కు ఘనంగా వీడ్కోలు

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్, హనుమకొండ జిల్లాల పర్యటన ముగించుకుని జనగామ జిల్లాకు వెళ్లిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాతోపాటు పలువురు ఉన్నతాధికారులు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈమేరకు బుధవారం వరంగల్ ఎన్ఐటీ అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జనగామ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో పోలీసులు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు గౌరవ వందనం సమర్పించారు.

హైడ్రా పేరుతో బెదిరిస్తే కఠిన చర్యలు

2 లో

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక

మావోయిస్టు నేత
అనిల్ లొంగుబాటు

- స్వగ్రామం నల్లబెల్లి మండలంలోని అర్శనపల్లి
- లొంగిపోయిన అనిల్ పై రూ.4లక్షల రివార్డు
- వెల్లడించిన వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

5 లో

- ఉమ్మడి జిల్లాలోనే పీడీఎస్ రైస్ కోటాలో మొదటిది హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్
- ఈ గోదాము ద్వారా 265 రేషన్ షాపులకు నెలనెలా 2500 టన్నుల రైస్
- తూకం వేయకుండానే ఇక్కడ బ్యాగుల లెక్కన రేషన్ డీలర్లకు బియ్యం అందజేత
- క్వింటాల్ కు సగటున మూడు కిలోల లెక్కన రైస్ నొక్కేస్తున్న వైనం
- తద్వారా గోదాము వద్ద మిగులుతున్న 750 క్వింటాళ్ల రైస్
- ఈ దందాలో పౌరసరఫరాల సంస్థలోని పలువురి పాత్ర
- ఏటా దాదాపు రూ.2 కోట్ల అక్రమార్జన.. వాటాలుగా పంపకం

2 లో

ఎంఎల్ఎస్ పాయింట్ తూకం ఆమ్‌దాన్!
ప్రతి నెలా రూ.15 లక్షలు!

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) లో హనుమకొండలోని మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము కీలక భూమిక పోషిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రేషన్ షాపులకు నెలనెలా పీడీఎస్ రైస్ అత్యధికంగా ఇచ్చే ఎంఎల్ఎస్ పాయింట్ ఇదే కావటం విశేషం. ఉదాహరణకు భూపాలపల్లి జిల్లాలోని రేషన్ షాపులకు ప్రతినెల ప్రభుత్వం కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ కోటా సుమారు 1200 టన్నులు. ఇదే హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము ద్వారా నెలనెలా రేషన్ షాపులకు చేరుతున్న పీడీఎస్ రైస్ 2500 టన్నులు. హనుమకొండ జిల్లాలో ఈ గోదాముతో పాటు పరకాల కేంద్రంగా మరో ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము పనిచేస్తుండటం గమనార్హం. కోటాలోనే కాదు అక్రమ దందాలోనూ హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము అగ్రభాగాన ఉంటున్నట్లు తెలిసింది. ఇంకేముంది ఈ గోదాము ద్వారా అక్రమార్కులు అందినకాడికి నొక్కేస్తున్నట్లు సమాచారం. ఇతర వ్యవహారాలను పక్కన పెడితే కేవలం తూకం వేయకుండా రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ ఇవ్వడం ద్వారా ప్రతినెల ఇక్కడ అక్షరాల సుమారు రూ.15 లక్షలకు పైగా ఆమ్ దాన్ పొందుతున్నట్లు తెలిసింది. ఇలా ఏడాదిలో సమకూరుతున్న దాదాపు రూ.2 కోట్లను పర్సంటేజ్ లెక్కన అక్రమార్కులు పంచుకుంటున్నట్లు సమాచారం.

—అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

గొంతుకోసి.. దోచుకెళ్లారు

బస్వాపూర్ లో ముసుగు దొంగల బీభత్సం

నాలుగున్నర తులాల బంగారం, రూ.లక్ష నగదు అపహరణ

అక్షర దర్బార్, కాటారం : ఒంటరిగా ఉన్న ఇంటిని టార్గెట్ చేశారు..అదును చూసి కాపు కాచారు..ఏకంగా మహిళ గొంతును కోసి అడ్డువచ్చిన భర్తను సైతం కట్టేసి దోచుకెళ్లిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బస్వాపూర్ గ్రామంలో సంచలనం సృష్టించింది. కాటారం ఎస్సై అభినవ్ తెలపిన వివరాల ప్రకారం... గ్రామంలోని టోల్ ప్లాజా పక్కన స్వర్ణలత, తిరుపతి అనే దంపతులు కిరాణా షాపు నిర్వహిస్తూ నివాసముంటున్నారు. అయితే బుధవారం అర్ధరాత్రి సమయంలో మంకీ క్యాప్ ధరించిన ముగ్గురు గుర్తుతెలియన వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. టాయిలెట్ కోసమని బయటికి వచ్చిన స్వర్ణలతపై కత్తులతో దాడిచేసి గొంతు కోశారు. భర్త తిరుపతిని సైతం తాళ్లతో బంధించి నాలుగున్నర తులాల బంగారంతో పాటు రూ.లక్ష నగదు, బైకును దుండగులు దోచుకెళ్లినట్లు ఎస్సై వెల్లడించారు.

5 లో

కేసీఆర్ ను
కలిసిన కవిత

- తండ్రి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం
- పదిరోజుల పాటు ఎర్రవల్లి ఫాంహౌస్ లోనే విశ్రాంతి

2 లో

ఏసీబీ వలలో డిప్యూటీ రిజిస్ట్రార్..

5 లో

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

265 రేషన్ షాపులు

హనుమకొండ జిల్లాలో 14 మండలాలు ఉంటే.. వీటిలో 8 మండలాలు హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింటు గోదాము పరిధిలోనే ఉన్నాయి. ఇవి హనుమకొండ, కాజీపేట, ఐనవోలు, ధర్మసాగర్, వేలేరు, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్ పర్తి. ఈ మండలాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడానికి ప్రభుత్వం 265 చౌక దుకాణాలు నిర్వహిస్తుంది. ఈ దుకాణాలన్నింటికీ నెలనెలా హనుమకొండలోని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము నుంచి సుమారు 2500 టన్నుల పీడీఎస్ రైస్ అందజేస్తుంది. ఈ క్రమంలో ప్రతినెల 265 రేషన్ షాపుల డీలర్లు హనుమకొండలోని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము నుంచి ప్రభుత్వం తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకెళ్తున్నారు.

ప్రతి నెల రూ.15 లక్షలు!

ఎంఎల్ఎస్ పాయింట్ తూకం ఆమ్ దాన్!

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) లో హనుమకొండలోని మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము కీలక భూమిక పోషిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రేషన్ షాపులకు నెలనెలా పీడీఎస్ రైస్ అత్యధికంగా ఇచ్చే ఎంఎల్ఎస్ పాయింట్ ఇదే కావటం విశేషం. ఉదాహరణకు భూపాలపల్లి జిల్లాలోని రేషన్ షాపులకు ప్రతినెల ప్రభుత్వం కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ కోటా సుమారు 1200 టన్నులు. ఇదే హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము ద్వారా నెలనెలా రేషన్ షాపులకు చేరుతున్న పీడీఎస్ రైస్ 2500 టన్నులు. హనుమకొండ జిల్లాలో ఈ గోదాముతో పాటు పరకాల కేంద్రంగా మరో ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము పనిచేస్తుండటం గమనార్హం. కోటాలోనే కాదు అక్రమ దందాలోనూ హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము అగ్రభాగాన ఉంటున్నట్లు తెలిసింది. ఇంకేముంది ఈ గోదాము ద్వారా అక్రమార్కులు అందినకాడికి నొక్కేస్తున్నట్లు సమాచారం. ఇతర వ్యవహారాలను పక్కన పెడితే కేవలం తూకం వేయకుండా రేషన్ డీలర్లకు పీడీఎస్ రైస్ ఇవ్వడం ద్వారా ప్రతినెల ఇక్కడ అక్షరాల సుమారు రూ.15 లక్షలకు పైగా ఆమ్ దాన్ పొందుతున్నట్లు తెలిసింది. ఇలా ఏడాదిలో సమకూరుతున్న దాదాపు రూ.2 కోట్లను పర్సంటేజ్ లెక్కన అక్రమార్కులు పంచుకుంటున్నట్లు సమాచారం.

- ఉమ్మడి జిల్లాలోనే పీడీఎస్ రైస్ కోటాలో మొదటిది హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్
- ఈ గోదాము ద్వారా 265 రేషన్ షాపులకు నెలనెలా 2500 టన్నుల రైస్
- తూకం వేయకుండానే ఇక్కడ బ్యాగుల లెక్కన రేషన్ డీలర్లకు బియ్యం అందజేత
- క్వింటాల్ కు సగటున మూడు కిలోల లెక్కన రైస్ నొక్కేస్తున్న వైనం
- తద్వారా గోదాము వద్ద మిగులుతున్న 750 క్వింటాళ్ల రైస్
- ఈ దందాలో పౌరసరఫరాల సంస్థలోని పలువురి పాత్ర
- ఏటా దాదాపు రూ.2 కోట్ల అక్రమార్జన.. వాటాలుగా పంపకం

- తూకం వేయకుండా...

స్టేజి-1 గోదాము నుంచి ప్రభుత్వం ప్రతినెల వే బ్రిడ్జిపై తూకం వేసి పీడీఎస్ రైస్ ను ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములకు తరలిస్తుంది. నిబంధనల ప్రకారం ఎంఎల్ఎస్ పాయింట్ గోదాముల వద్ద విధుల్లో ఉన్న పౌరసరఫరాల సంస్థ అధికారు(ఇంఛార్జి)లు తమ సిబ్బందితో కలిసి ప్రతి నెల రేషన్ డీలర్లకు తూకం వేసి పీడీఎస్ రైస్ అందజేయాల్సి ఉంది. హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద నిబంధనలు అమలు కావడం లేదు. ఒక్కో బ్యాగులో 50 కిలోల లెక్కన నేరుగా బియ్యంతో కూడిన బస్తాలను ఈ గోదాము ఇంఛార్జి రేషన్ డీలర్లకు అప్పగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో స్టేజి-1 గోదాంము నుంచి లారీల ద్వారా వచ్చే పీడీఎస్ రైస్ ను ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములోకి దింపకుండానే ఆ లారీల్లో ఉన్న బియ్యం బస్తాలను డైరెక్ట్ గా రేషన్ డీలర్ల వెహికిల్స్ లో లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడూ తూకం వేయటం వంటిది జరగటం లేదు.

- ఒక్కో రైస్ బ్యాగ్ ద్వారా...

పీడీఎస్ రైస్ ను ప్రభుత్వం సంచుల ద్వారా రేషన్ డీలర్లకు సరఫరా చేస్తుంది. ఒక్కో బ్యాగు ద్వారా 50 కిలోల చొప్పున ఇస్తుంది. అయితే, వివిధ కారణాల వల్ల ప్రతి బ్యాగులో కిలో నుంచి రెండు కిలోల వరకు బియ్యం తక్కువగా వస్తున్నట్లు రేషన్ దుకాణాల డీలర్లు చాలా కాలంగా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు. తమకు పీడీఎస్ రైస్ తూకం వేసి ఇవ్వాలని కోరుతున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ గోదాముల వద్ద అదేమి పట్టించుకోకుండా బ్యాగుకు 50 కిలోల లెక్కన ఇన్చార్జిలు రేషన్ డీలర్లకు నెలనెలా అందజేస్తున్నారు. ఫలితంగా ఒక్కో క్వింటాల్ కు సగటున దాదాపు మూడు కిలోల చొప్పున తమకు పీడీఎస్ రైస్ తక్కువగా వస్తుందనేది రేషన్ డీలర్ల వాదన. ఈ లెక్కన హనుమకొండ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము వద్ద నెలనెలా 2500 టన్నుల పీడీఎస్ రైస్ ను తూకం వేయకుండా రేషన్ డీలర్లకు అందజేస్తుండటం ద్వారా ఈ గోదాము నిర్వాహకులకు దాదాపు 750 క్వింటాళ్ల బియ్యం మిగులుతున్నట్లు తెలిసింది. మార్కెట్లో పీడీఎస్ రైస్ కు రూ.2వేల నుంచి రూ.2300 వరకు డిమాండ్ ఉన్నట్లు సమాచారం. క్వింటాకు రూ.2 వేల చొప్పున లెక్కేసినా ప్రతి నెల రూ.15 లక్షలు అక్రమ ఆమ్ దాన్ ఈ గోదాం నిర్వాహకులకు సమకూరుతున్నట్లు తెలుస్తుంది. దీన్ని గోదాము నిర్వహించే వారి నుంచి మొదలుకొని పౌరసరఫరాల సంస్థలో జిల్లా స్థాయి వరకు కొందరు వాటాలుగా పంచుకుంటున్నట్లు ప్రచారంలో ఉంది.

హైడ్రా పేరుతో బెదిరిస్తే కఠిన చర్యలు

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్‌లో కొందరు కింది స్థాయి అధికారులు హైడ్రా పేరుతో భయపెట్టి.. బెదిరించి అవినీతికి పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

రేపు ములుగు జిల్లాకు మంత్రులు

- దేవాదుల పంపింగ్ స్టేషన్ ను పరిశీలించనున్న ఉత్తమ్ , పొంగులేటి, సీతక్క

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లాలో రేపు మంత్రుల పర్యటన ఖరారైంది. శుక్రవారం ఉదయం 9 గంటలకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ములుగు జిల్లాలోని దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించిన పంపింగ్ స్టేషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజినీర్లతో మంత్రులు సమీక్షను నిర్వహించనున్నారు.

కేసీఆర్ ను కలిసిన కవిత

తండ్రి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం

పదిరోజుల పాటు ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే విశ్రాంతి

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ పై విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే. ఇక గురువారం మధ్యాహ్నం ఆమె తన తండ్రి, మాజీ సీఎం కేసీఆర్ ను కలిశారు. భర్త అనిల్, కుమారుడు ఆధిత్యతో ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వచ్చిన కవితకు మంగళహారతి పట్టి ఘనస్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్ పాదాలకు నమస్కరించి కవిత ఆశీర్వాదం తీసుకున్నారు. ఐదు నెలల తర్వాత కుమార్తెను చూసి కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. కవిత వెంట మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పదిరోజుల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు సహకరించాలని కోరారు.

అంబానీని దాటేసిన అదాని

అక్షరదర్బార్, ఢిల్లీ : దిగ్గజ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భారత్‌లోని కుబేరుల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. కేవలం ఒక్క ఏడాదిలోనే ఆయన సంపద రెట్టింపు అయ్యింది. దీంతో ఆ స్థానంలో కొనసాగుతున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఈ మేరకు హురూన్ ఇండియా రిచ్ లిస్టును విడుదల చేసింది. ప్రస్తుతం దేశంలో 334 మంది బిలియనీర్లు ఉన్నట్లు నివేదిక తెలిపింది. గౌతమ్ అదానీ వ్యక్తిగత సంపద విలువ రూ. 11.61 లక్షల కోట్లుగా పేర్కొంది. ముకేశ్ అంబానీ రూ. 10.14 లక్షల కోట్లతో రెండో స్థానం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అధినేత శివ్‌నాడార్ రూ.3.14 లక్షల కోట్లతో మూడో స్థానంలో ఉన్నారు. సీరమ్ ఇన్స్టిట్యూట్ అధినేత సైరస్ పూనావాలా నాలుగో స్థానంలో నిలవగా.. సన్‌ఫార్మా అధినేత దిలీప్ సంఘ్వీ ఐదో స్థానంలో నిలిచారు.

పచ్చని పల్లెల్లో గుడుంబా చిచ్చు..

- తండాలు, గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా తయారీ
- కుటీర పరిశ్రమలా సారా వ్యాపారం
- చిన్న వయసులోనే బానిసవుతున్న యువత
- నిండు ప్రాణాలు బలితీసుకుంటున్న గుడుంబా
- పట్టించుకోని అధికారులు, యంత్రాంగం
- రోడ్డున పడుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలు

అక్షర దర్బార్,రేగొండ: పచ్చని పల్లెల్లో నాటు సారా ఏరులై పారుతోంది. గుడుంబా అమ్మకాలు మద్యం అమ్మకానికి దీటుగా సాగుతున్నాయి. రేగొండ,గోరి కొత్తపల్లి మండలాల్లో గుడుంబా విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నా, పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. దీనికి తోడు గుడుంబాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు అటువైపుగా కన్నెత్తి చూడకుండా మామూళ్ల మత్తులో ఊగుతున్నారు. గుడుంబా కు బానిసలై పేద, మధ్యతరగతి కుటుంబాలు చిన్నాభిన్నమవు తున్నాయి. మండలంలో ఎనీ టైం గుడుంబా అందుబాటులో ఉండడంతో తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు రేగొండ,గోరి కొత్తపల్లి మండలం తో పాటుగా గ్రామాల్లో గుడుంబా విక్రయాలు జోరుగా కొనసాగడం తో గుడుంబా బాబులు అనునిత్యం గుడుంబా సేవించి, గ్రామాల్లో గొడవలకు దిగుతున్నారు. రోజు వారీ కూలీలు పనులకు వెళ్లకుండా, ఫుల్ గా తాగి వీధుల వెంట నానా హంగామా చేస్తున్నారు. దీంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

రోడ్డున పడుతున్న కుటుంబాలు.

పచ్చని పల్లెల్లో గుప్పుమంటు చిచ్చు రేపుతున్న నాటు సారాను ప్రభు త్వం నిషేధించినప్పటికీ రేగొం డ, గోరి కొత్తపల్లి మండలాల్లోని పల్లె ప్రాంతాలలో గుడుంబా ఏరులై పారుతుంది. దీంతో గ్రామాలకు పగలు రాత్రి అనే తేడా లేకుండా వాహనాల ద్వారా అక్రమంగా తరలించి గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయి. నా టు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బాని సలై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

యూరియా, అమోనియాతో సారా తయారీ

నాటు సారా తయారీకి బెల్లంతో పాటుగా పటిక ,యూరియా, అమోనియా, నాగా స్వరం బిల్లలు, టాబ్లెట్స్ ఇవే కాకుండా కొన్ని చెట్ల నుండి తీసిన రసాయనాలను విష పదార్థాలను కలిపి తయారు చేయడంతో నాటు సారాను సేవించిన వ్యక్తులకు ఊపిరితిత్తులు పాడవటం క్యాన్సర్,అల్సర్ వంటి మరెన్నో సమస్యలకు దారితీస్తున్నాయి.నాటు సారా తాగడంతో మోహాలు ఉబ్బి మంచానికే పరిమితమైన వారు ఎందరో ఉన్నారు. నిఘా పెట్టాల్సి న అధికారులే పట్టించుకోకపోవడంతో నాటు సారా వ్యాపారస్తులు మండలాల్లో రాజ్యమేలుతున్నారు. పోలీస్ శాఖ అధికారులు నాటు సారా స్థావరాలపై దాడులు ఎందుకు నిర్వహించడం లేదు. దాడులు నిర్వహించినప్పుడు కేసులు పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నాటు సారా విక్రయాలను అరికట్టాలని రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల ప్రజలు వేడుకుంటున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

ఒకే పోలింగ్ కేంద్రంలో అందరి ఓట్లుండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటరు మెర్జింగ్, ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, పిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 మండలాల పరిధిలో 248 గ్రామ పంచాయతీల పరిధిలో 2092 వార్డులున్నట్లు తెలిపారు. వార్డులు వారీగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా ఓటరు జాబితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 21న తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణ రావు, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల: నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు రూ.45లక్షల 5220 విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 33 మంది లబ్ధిదారులకు 9 లక్షల 695వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను, అదేవిధంగా పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు 15 లక్షల 1740 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 39 మంది లబ్ధిదారులకు రూ.11,87,500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ నిధులను కూడా మంజూరు చేశామని అన్నారు.

దుగ్గొండిలో బీజేపీ వర్క్ షాప్

హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

మాట్లాడుతున్న రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి: బీజేపీ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం దుగ్గొండి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నెదురు రాజేందర్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడారు. బీజేపీ 2024 సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలో చేరి వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ మండల నూతన కమిటీని ఎన్నకున్నారు ఉపాధ్యక్షులుగా ముప్పారపు జగదీశ్, కాతరబాజీ చిరంజీవి, యాదగిరి నవీన్, ప్రధాన కార్యదర్శులుగా మొకిడే ప్రభాకర్, చెల్పూరి రాజు, కార్యదర్శిగా దూలం రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నీలం రాజు, కక్కెర్ల నాగరాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా కొండపాక మధు, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా బానోతు వెంకటేష్ ను ఎన్నకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, నాయకులు అన్న లింగన్న, నూతనకంటి శ్రీనివాస్, ఎడ్ల శశిధర్ రెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా కన్వీనర్ ఆముదాల రమేష్, పల్లకొండ శ్రీను, ఈర సందీప్ పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

వామపక్షాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

అక్షర దర్బార్,తొర్రూరు: రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ (ఎం), సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బైకు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వినోద్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఓమ భిక్షపతి, ముంజంపల్లి వీరన్న, ఉడుగుల లింగయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 42 లక్షల రైతు కుటుంబానికి రూ.31 వేల కోట్లు మంజూరు చేసి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్, వెంకటేశ్వర్లు, సాయిలు, మహేందర్, లక్ష్మణ్, రాములు, స్వామి, యాకయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ప్రజా సంక్షేమమే ప్రథమ ధ్యేయం

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- నర్సంపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం

అక్షర దర్బార్, నర్సంపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిత్యం ప్రజల వెంటే ఉంటానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఆయన నియోజకవర్గ నాయకులతో కలిసి కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ముందుంటానని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేస్తానన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

అక్షర దర్బార్,తొర్రూరు: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం శాట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డిలతో కలిసి రామచంద్రయ్య ప్రారంభించారు. అనంతరం టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనారాయణ, పీడీ ప్రవీణ్ రెడ్డి, ఇండియన్ స్పోర్ట్స్ నిర్వాహకులు భాస్కర్, శివకుమార్, ఉమేష్, యాకన్న, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

అక్షర దర్బార్, నల్లబెల్లి : మండలం కేంద్రానికి చెందిన ఎండీ మహ్మద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని మహేష్ రూ.పదివేలు ఆర్థిక సాయం అందచేశాడు. ఆయన వెంట మాసంపెల్లి అఖిల్, పరికి పవన్, జక్కోజ్ కృష్ణ, పోడేటి పవన్ పాపయ్య తదితరులు ఉన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి భూమయ్య

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్, పరకాల : కామ్రేడ్ పరికరాల భూమయ్య బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. శాయంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన భూమయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ జిల్లాల విభజన సమయంలో శాయంపేట మండలం వరంగల్ జిల్లాలోనే ఉండాలన్న తమ పోరాటంలో భూమయ్య పాలుపంచుకుని చురుకుగా వ్యవహరించారని గుర్తు చేసుకున్నారు. అతి సాధారణమైన జీవితం గడిపి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, మారపల్లి బుజ్జన్న, రాజు, రాజేందర్, కట్టయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండల కేంద్రంలో వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఆదర్శవాణి స్కూల్ విద్యార్థులు పిరమిడ్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, కోశాధికారి కందికొండ రాజు కోచ్ ఇటుకాల దేవేందర్, ఆదర్శవాణి ప్రిన్సిపాల్ రవి మణికంఠ, ఐలయ్య, అంజాద్ పాషా క్రీడాకారులు కక్కెర్ల సుమన్, శ్రీధర్, కక్కెర్ల ప్రమోద్, కందికొండ కుమార్, కందికొండ సుధాకర్, కందికొండ లక్ష్మణ్, కొంగరి నరేష్, కంది పెల్లి శెంకర, కామిశెట్టి శ్రీకాంత్, గోర్కటి రాజ్ కుమార్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కానీ రైతులను గుర్తించాలి

-జిల్లా వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్

అక్షర దర్బార్ భూపాలపల్లి:రైతు కుటుంబాల నిర్ధారణ కొరకు జిల్లాలో ఉన్న 36 బ్యాంక్ బ్రాంచిలలో 4190 మంది రైతులు ఒంటరిగా ఉన్నారని, వీరి కుటుంబ వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించడం కొరకు ఆయా గ్రామాల్లో షెడ్యూలు ప్రకారం వ్యవసాయ అధికారులు మీ గ్రామాలను సందర్శిస్తారని తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ఇతర సమస్యలు:

మీ ఖాతా రుణ మాఫీ జాబితాలో కనిపించకపోయినా, కుటుంబంలో యజమాని లేదా యజమానురాలు లేకపోయినా, చనిపోయిన కేసులు ఉన్నా మీ వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి రాతపూర్వకంగా తెలియచేయాలని అన్నారు.

మండల నోడల్ అధికారుల వివరాలు:

భూపాలపల్లి : సతీశ్ కుమార్, 7288894772,
చిట్యాల: శ్రీనివాస్ రెడ్డి, 9110388920,
టేకుమట్ల : సారయ్య, 9490585578,
రేగొండ: వాసుదేవ రెడ్డి 7288894775,
మొగుళ్లపల్లి : సురేందర్ రెడ్డి, 7288895776.
ములుగు ఘనపురం : ఐలయ్య, 7288894773.
కాటారం : సరిత 9491470229,
మహదేవ్ పూర్ : ధర్మేందర్ 9052400390,
మల్హర్ రావు : సుధాకర్ 8019900361,
మహా ముతారం: శివకృష్ణ 9381482448.
పలిమెల : పృథ్వీ 7288894161

బాధిత కుటుంబానికి దొమ్మాటి పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన శనిగరం కొంరుమల్లు కూతురు ఉష, మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి తండ్రి నల్లెల్ల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య కలిసి గురువారం పరామర్శించారు. ఆయనతో పాటు నాయకులు పర్నెం తిరుపతి రెడ్డి, అడిదల చంద్రారెడ్డి, మడికొండ సంపత్ కుమార్, అముదాలపల్లి మల్లేష్, డాక్టర్. మడికొండ శ్రీను, బొట్ల రవిసామ్రాట్, ఆదిరెడ్డి, బీమిడి నాగిరెడ్డి, చేరిపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ యూత్ ఎలక్షన్స్ ప్రచారం

దుగ్గొండి, అక్షర దర్బార్ : యూత్ ఎలక్షన్స్ లో భాగంగా యూత్ నాయకులు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లె, ముద్దునూరు గ్రామాల్లో యువతను కలిసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్ష అభ్యర్థి కొత్తకొండ రవివర్మ, నర్సంపేట ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షులు జయరాం నాయక్, సీనియర్ నాయకులు జంగిలి రవి, జంగిల్ నగేష్, ప్రేమ్ కుమార్,వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ, అమ్మ రోహిత్, కమలాకర్, రాజబాబు నవీన్ శ్రీను, క్రాంతి, వివేక్, హరీష్ , కృష్ణకాంత్, నేతాజీ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

అక్షర దర్బార్, పరకాల : కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఉదయం పత్రిక ఎడిటర్ కోలే దామోదర్ రావు – లక్ష్మిబాయి కొడుకు వంశీ కిషోర్ –వర్షిని వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు నాయకులు చెట్టుపెల్లి శివాజీ, జెండా రాజేష్, మోటె చిరంజీవి, లడె గోపాల్ పాల్గొన్నారు.

మావోయిస్టు నేత అనిల్ లొంగుబాటు

- స్వగ్రామం నల్లబెల్లి మండలంలోని అర్షనపల్లి
- లొంగిపోయిన అనిల్ పై రూ.4లక్షల రివార్డు
- వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

రివార్డు అందజేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హనుమకొండ: సీపీఐ (ఎంఎల్) మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడు బుజ్జుగుండ్ల అనిల్ అలియాస్ క్రాంతి కిరణ్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయాడు. హనుమకొండలోని పోలీస్ కమిషనరేట్ లో సీపీ అంబర్ కిషోర్ ఝా మావోయిస్టు అనిల్ లొంగుబాటు వివరాలను మీడియాకు వెల్లడించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అర్షనపల్లి గ్రామానికి చెందిన అనిల్ తల్లిదండ్రులు ఇద్దరు గతంలో అప్పటి పీపుల్స్ వార్ గ్రూపులో పనిచేశారు. తల్లిదండ్రులు ఇద్దరూ మరణించడంతో అనిల్ ను తన తాత, నానమ్మలే పెంచారు. ఎల్ఎల్ బీ చివరి సంవత్సరం చదువుతున్న సమయంలో అనిల్ మావోయిస్టు పార్టీ అనుబంధ సంస్థ అయిన డీఎస్ ఈయు విభాగంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడిగా పనిచేశాడు. ఇదే సమయంలో అనిల్ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బడే చొక్కారావు ప్రోత్సాహంతో 2021లో మావోయిస్టు పార్టీలో చేరాడు. అనిల్ కొద్దిరోజులు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న, కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ వద్ద వ్యక్తిగత సహాయకుడిగా పనిచేశాడు. 2023లో పార్టీ ఆదేశాల మేరకు చత్తీస్గఢ్ రాష్ట్రంలోని మాడు ఏరియా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టాడు. రెండు సంవత్సరాలకు పైగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన అనిల్ కొద్దికాలంగా నరాలకు సంబంధించిన వ్యాధి సమస్యతో పాటు మావోయిస్టు పార్టీకి ప్రజల నుంచి ఎదురవుతున్న వ్యతిరేకత, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితుడై జనజీవన స్రవంతిలో కలిసేందుకు నిర్ణయించుకొని లొంగిపోయినట్లు సీపీ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. అనిల్ పై ప్రభుత్వం రూ.4 లక్షల రివార్డు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ రివార్డును చెక్కు రూపంలో అనిల్ కు అందజేశారు. అదనపు డీసీపీ రవి, ఏసిపి జితేందర్ రెడ్డి మీడియా సమావేశంలో పాల్గొన్నారు

గొంతుకోసి.. దోచుకెళ్లారు

- బస్వాపూర్లో ముసుగు దొంగల భీభత్సం
- నాలుగున్నర తులాల బంగారం,రూ.లక్ష నగదు అపహరణ

అక్షర దర్బార్, కాటారం : ఒంటరిగా ఉన్న ఇంటిని టార్గెట్ చేశారు..అదును చూసి కాపు కాచారు..ఏకంగా మహిళ గొంతును కోసి అడ్డువచ్చిన భర్తను సైతం కట్టేసి దోచుకెళ్లిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బస్వాపూర్ గ్రామంలో సంచలనం సృష్టించింది. కాటారం ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలోని టోల్ ప్లాజా పక్కన స్వర్ణలత, తిరుపతి అనే దంపతులు కిరాణా షాపు నిర్వహిస్తు నివాసముంటున్నారు. అయితే బుధవారం అర్ధరాత్రి సమయంలో మంకీ క్యాప్ ధరించిన ముగ్గురు గుర్తుతెలియన వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. టాయిలెట్ కోసమని బయటికి వచ్చిన స్వర్ణలతపై కత్తులతో దాడిచేసి గొంతు కోశారు. భర్త తిరుపతిని సైతం తాళ్లతో బంధించి నాలుగున్నర తులాల బంగారంతో పాటు రూ.లక్ష నగదు, బైకును దుండగులు దోచుకెళ్లినట్లు ఎస్సై వెల్లడించారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ

బస్వాపూరులో దోపిడి దొంగలు సృష్టించిన బీభత్సం ఘటన తీరును పోలీస్ శాఖ సీరియస్ గా తీసుకుంది. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా ఏఎస్పీ బోనాల కిషన్ ఆధ్వర్యంలో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటన స్థలాన్ని డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, సీసీఎస్ అధికారులు పరిశీలించి ఆధారాలు సేకరించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఏఎస్పీ బోనాల కిషన్ పేర్కొన్నారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని ఎప్పటికప్పుడూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూనే ఉంటుందని తెలిపారు. ఆయన వెంట కాటారం డీఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి, ఎస్సై అభినవ్ ఉన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ

ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించాలి

- రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి
- స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి
- గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ జాబితా తయారీపై కలెక్టర్లతో సమీక్ష

అక్షరదర్బార్, హనుమకొండ : గ్రామ పంచాయతీల వారీగా ఓటర్, పోలింగ్ స్టేషన్ల జాబితాను రూపొందించాలని స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి ఆదేశించారు. గ్రామ పంచాయతీల వారీగా ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీపీఓలతో హైదరాబాద్ నుంచి స్టేట్ ఎలక్షన్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనికి మాడ్యుల్ ఉందని, దాని ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఓటర్ జాబిత తయారీ, మ్యాపింగ్ పనులు చేసేందుకు ప్రతి మండలంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్, ఇంటర్నెట్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో కావాల్సిన అధికారులు, సిబ్బంది ఉన్నారో లేదో తెలుసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన ఓటర్ జాబితాకు అనుగుణంగా గ్రామాల వారీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 600-650 మంది ఓటర్లు ఉండేలా చూసుకోవాలని, ఓటర్లను బట్టి కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. వార్డుల వారీగా రూపొందించిన ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను వచ్చే నెల 6వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. ఓటర్ల జాబిత తయారీ, పోలింగ్ కేంద్రాల వివరాలు ఎప్పటికపుడు అప్ డేట్, రూపొందించడంలో ఉత్తమ ప్రతిభను చూపినందుకు కలెక్టర్ ప్రావీణ్యను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ప్రశంసించారు. జిల్లాలో గ్రామపంచాయతీలు 208 ఉండగా, మొత్తం మ్యాపింగ్ ప్రక్రియ 85 శాతం పూర్తి అయ్యిందని, మిగతా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3, 73, 900 మంది ఉన్నారని వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

- సమాజానికి ఉపయోగపడే శక్తులుగా మారాలి
- వీబీఐటీ చైర్మన్ గౌతమ్ రావు
- కళాశాలలో ఘనంగా ఇండక్షన్ -2024

అక్షరదర్బార్, హైదరాబాద్ : విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే శక్తులుగా మారాలని, దేశ భవిష్యత్ నేటి విద్యార్థులపైనే ఆదారపడి ఉందని విజ్ఞానభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ గౌతమ్ రావు అన్నారు. ఘట్ కేసర్ మండలం ఔషాపూర్లో వీబీఐటీలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ 2024 కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ గౌతమ్ రావు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యలో ప్రవేశించడం ద్వారా సరికొత్త ప్రపంచపు తలుపులను తట్టి, ఆధునికసాంకేతిక ప్రపంచంలోకి విద్యార్థులందరూ అడుగుపెట్టినట్లు అయ్యిందన్నారు. విజ్ఞానభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి గొప్ప ఆశయం, లక్ష్యం ఉందన్నారు. వివేకానంద స్వామి బోధనల స్ఫూర్తితో, మానసికంగా, శారీరకంగా బలోపేతమైన యువతను తయారుచేసి తద్వారా శక్తివంతమైన సమాజాన్ని నిర్మించాలన్నదే లక్ష్యమన్నారు. చదువుతోపాటు, సంస్కారాన్ని కూడా సమపాళ్ళలో నేర్పుతామన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ గౌతమ్ రావు.. లక్ష్యాలకు అనుగుణంగా అంకితభావంతో క్రమశిక్షణతో కలిసికట్టుగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న చైర్మన్ గౌతమ్ రావు

ఏసీబీ వలలో డిప్యూటీ రిజిస్ట్రార్..

- రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన శ్రీనివాసరాజు

పట్టుబడిన శ్రీనివాస రాజు

అక్షరదర్బార్, హైదరాబాద్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిప్యూటీ రిజిస్ట్రార్ రూ. లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. జిల్లా పరిధిలోని భారత్ కో ఆపరేటివ్ బ్యాంక్ తాదారులకు, కుటుంబ సభ్యులకు మధ్య వివాదం తలెత్తింది. వారి సమస్య పరిష్కారానికి డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీనివాస రాజును సంప్రదించారు. ఆయన బాధితుల నుంచి రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఈనెల 24న ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. గురువారం రూ.లక్ష ఇవ్వడానికి మేడ్చల్ కలెక్టరేట్ సమీకృత భవనంలో శ్రీనివాసరాజును కలవగా పార్కింగ్లో ఉన్న కారులో డబ్బును పెట్టాలని సూచించారు. ఆయన మొదటి అంతస్తు నుంచి కారు రిమోట్ కంట్రోల్ డోర్స్ ఓపెన్ చేయగా అందులో నగదు పెట్టారు. అక్కడే మాటు వేసి ఉన్న ఏసీబీ అధికారులు దాడి చేసి శ్రీనివాస రాజును పట్టుకున్నారు. నగదును స్వాధీనంచేసుకున్నారు.